

సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజలకు నమస్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ జగదీశ్‌రెడ్డి, వేదికపై ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దీపిక, వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, కాసోజు శంకరమ్మ, ఒంటెద్దు నర్సింహారెడ్డి, వై.వెంకటేశ్వర్లు, పూల రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు



జనం ఆనందం





# సూర్యాపేటా..

# గులాబీల తోటా!

## సీఎం కేసీఆర్ సభకు కదలివచ్చిన బీఆర్‌ఎస్ బలగం

సూర్యాపేటలో బీఆర్‌ఎస్ పార్టీ మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. గట్ల మీద వరుస కట్టినట్టు.. గుత్తుగుత్తులుగా పూలు విరబూసినట్లు గుంపులు, గుంపులుగా.. ఎటుచూసినా జనమే. సూర్యాపేట పట్టణంతోపాటు నాలుగు మండలాల నుంచి ట్రాక్టర్లు, ఆటోల్లో పెద్ద సంఖ్యలో రావడంతో కొత్త మార్కెట్ యార్డు సమీపంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఇది సూర్యాపేటనా, గులాబీల తోటనా! అన్నట్లు బీఆర్‌ఎస్ బలగం కనిపించింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభను గ్రాండ్ సక్సెస్ చేశారు. గులాబీ దళపతి ప్రసంగిస్తున్నంత సేపూ ఆసక్తిగా వినడంతోపాటు ఉత్సాహాన్ని కనబర్చారు. జనం గుంపులు గుంపులుగా గులాబీ గుత్తులుగా కనిపించారు.

– సూర్యాపేట, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)



ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగానికి చప్పట్లతో మద్దతు తెలుపుతున్న జనం



ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సభా వేదికపై సీఎం కేసీఆర్‌కు నమస్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకురాలు శంకరమ్మ, చిత్రంలో ఎంపీ లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, చెరుకు సుధాకర్



సీఎం కేసీఆర్‌కు నమస్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సభా ప్రాంగణం వెలుపల ప్రజలు



సభలో యువకుల జోష్





సూర్యాపేటలో బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన జనం, పార్టీ శ్రేణులు



సభకు వచ్చిన దివ్యాంగురాలు



యువత ఉత్సాహం